క్లుప్తంగా

నేడు తైబజార్ వేలం పాట

భువనగిరిటౌన్ : భువనగిరి మున్సిపాలిటీ తైబజార్ వేలం పాట సోమవారం సాయంత్రం 4గంటలకు నిర్వహించనున్నారు. వచ్చే ఏడాది మార్చి 31వ తేదీ వరకు తైబజార్ వసూలుకు ఈ నెల 26వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలని అధికారులు ఉత్తర్వులు జారీ చే శారు. శివశంకర్ పేరుతో ఒకటే దరఖాస్తు రావడంతో అధికారులు ఈ నెల 28వ తేదీ మధ్యాహ్నం 2 గంటల వరకు దరఖాస్తు గడువు పొడిగించారు. ఒకటే దరకాస్తు వస్తే సర్కారు వారి పాటతోనే సరిపెట్టాల్సి వస్తుంది. అధికారులు ప్రచారం కల్పించపోవడంతో మున్సిపాలిటీకి ఆదాయం తగ్గే అవకాశం ఉంది.

ఎమ్మెల్యేను కలిసిన ఆర్యవైశ్య సంఘం సభ్యులు



ఎమ్మెల్యే అనిల్‌కుమార్‌రెడ్డిని సన్మానిస్తున్న వైశ్య సంఘం సభ్యులు

వలిగొండ : ఆర్యవైశ్య సంఘం వలిగొండ మండల నూతన కమిటీ సభ్యులు ఆదివారం భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డిని హైదరాబాద్‌లోని ఆయన స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసారు. అనంతరం ఆయనను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో బెలిద నాగేశ్వర్, గజ్జెల అమరేందర్, అపిశెట్టి సంతోష్, డోగిపర్తి సంతోష్, గౌరిశెట్టి అశోక్, చీకటిమల్ల వెంకటేశ్వర్లు, బెలిద శ్రీనివాస్, గజ్జెల శ్రీధర్, నాగేశ్వర్ పాల్గొన్నారు.

సీపీఎం గ్రామశాఖ కార్యదర్శిగా శ్రీశైలం



చౌటుప్పల్ రూరల్: మండలంలోని మందోళ్లగూడెం సీపీఎం గ్రామశాఖ కార్యదర్శిగా కొండె శ్రీశైలం ఎకగ్రీవంగా ఎన్నికయ్యారు. 11వ గ్రామశాఖ మహాసభ నిర్వహించారు. ఈ మహాసభల్లో కార్యదర్శితో పాటు సింగరాయచెర్వు కార్యదర్శిలుగా సప్పిడి రాఘవరెడ్డి, నీల అంజయ్య, పాపగళ్ల లింగస్వామి, మందోళ్లగూడెం శాఖ కార్యదర్శులుగా ఇట్టబోయిన శేఖర్,కొండె అంజయ్య, కూరెళ్ల సంజీవరెడ్డి,తూర్పుగూడెం శాఖ కార్యదర్శిలుగా బోరెం శ్రీనివాస్‌రెడ్డి,పిట్టల నర్సమ్మతో పాటు మరో 26మందిని ఎన్నుకున్నారు.

అనుమానిత వ్యక్తులు కనిపిస్తే సమాచారం ఇవ్వాలి

చౌటుప్పల్ రూరల్: గ్రామాల్లో అనుమానిత వ్యక్తులు కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని చౌటుప్పల్ పోలీసులు సూచించారు.మండలంలోని దండుమల్కాపురం గ్రామంలో ప్రజలకు అవగాహన కల్పించారు.ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని అన్నారు. గ్రామాల్లో గంజాయి, డ్రగ్స్ వాడితే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. కార్యక్రమంలో హెడ్‌కానిస్టేబుల్ రవిశంకర్,డ్రైవర్ ఎస్.నర్సింహారెడ్డి పాల్గొన్నారు.

బ్రహ్మకుమారీస్ కేంద్రంలో దీపావళి వేడుకలు

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలోని బ్రహ్మకుమారీస్ కేంద్రంలో ఆదివారం దీపావళి వేడుకలు జరిగాయి. ముఖ్య అతిథిగా హాజరైన మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు దీపావళి జ్యోతిని ప్రారంభించారు. కార్యక్రమంలో నిర్వహకులు స్వర్ణలత, రాజు, సునీత, స్థానికులు బొబ్బిళ్ల మురళి, లక్ష్మిపతి, సత్యనారాయణ, సూర్యనారాయణ, కనకారావు, ముత్యాలు, వరలక్ష్మి, భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.

వైద్యశిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

మోత్కూరు : ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని రామన్నపేట సీఐ ఎస్.వెంకటేశ్వర్లు అన్నారు. మండలంలోని పాలడుగు గ్రామంలో చావా ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సమాజం పట్ల యువత సేవ చేయాలనే దృక్పథం ఏర్పరచుకోవాలని సూచించారు. ఆర్కే హాస్పిటల్ అధినేత సీహెచ్.రాజ్‌కుమార్ బృందం ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్ఐ డి.నాగరాజు, ఆర్గనైజర్ కొంపెల్లి రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

నవంబర్ 5న సీపీఎం మండల మహాసభ

భూదాన్‌పోచంపల్లి: పోచంపల్లి మండలం దోతిగూడెం గ్రామంలో నవంబర్ 5న సీపీఎం 8వ మండల మహాసభ నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ రాష్ట్రకమిటీ సభ్యుడు కొండమడుగు నర్సింహ తెలిపారు. ఆదివారం మండలంలోని దోతిగూడెంలో నిర్వహించిన ముఖ్య నాయకులతో సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మూసీ ప్రక్షాళనకు ముందుగా ఉద్యమాలు, పాదయాత్రలు చేసింది సీపీఎం అని పేర్కొన్నారు. మూసీ ప్రభావిత మండలాలకు గోదావరి జలాలను అందించాలని డిమాండ్ చేశారు. మహాసభకు ప్రజలు, కార్యకర్తలు, నాయకులు, ప్రజా సంఘాల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో సీపీఎం మండల కార్యదర్శి పగిళ్ల లింగారెడ్డి, నాయకులు గూడురు అంజిరెడ్డి, కోట రాంచంద్రారెడ్డి, ప్రసాదం విష్ణు, మంచాల మధు, గూడురు బుచ్చిరెడ్డి, నెల్లికంటి జంగయ్య, భిక్షపతి పాల్గొన్నారు.

వామ్మో.. వానరాలు



భువనగిరిలో ఓ ఇంట్లో గుంపులు గుంపులుగా..



భువనగిరి పట్టణంలోని ఓ ఇంటిముందు..

భువనగిరిలో కోతుల బెడద

- గుంపులు గుంపులుగా ఇళ్లలోకి చొరబడుతున్న వానరాలు
- తినుబండారాలు, పండ్ల చెట్లు ధ్వంసం
- అడ్డొచ్చి తరిమిన వారిపై దాడులు

భువనగిరిటౌన్ : జిల్లా కేంద్రంలో కోతుల బెడద రోజురోజుకూ పెరుగుతోంది. కోతులు గుంపులు గుంపులుగా వచ్చి కాలనీలపై విరుచుకుపడుతున్నాయి. ఇళ్లు, దుకాణాల్లో తినుబండరాలు, వస్తువులను ఎత్తుకెళ్లడంతోపాటు పండ్ల చెట్లను ధ్వంసం చేస్తున్నాయి. అంతే కాకుండా ప్రజలపై దాడులు చేస్తూ గాయపరుస్తున్నాయి. కోతుల భయంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. కోతుల నియంత్రణకు అధికారులు చర్యలు చేపట్టాలని పట్టణ వాసులు డిమాండ్ చేస్తున్నారు.

ఇళ్లలోకి చొరబడి..

అడవిలో జీవించాల్సిన కోతులు ఊర్లమీద పడుతున్నాయి. అటవీ ప్రాంతాలు రోజురోజుకూ అంతరించిపోతుండడంతో ఆహారం లభించకపోవడంతో గ్రామాల్లోకి వస్తున్నాయి. గుంపులుగుంపులుగా కాలనీల్లో సంచరిస్తూ వీరంగం సృష్టిస్తున్నాయి. ఇళ్లలో తయారు చేసుకున్న భోజనలతోపాటు పప్పు దినుసులు పట్టుకెళ్తున్నాయి. వీటితో కిరణషాపులు, పండ్ల దుకాణాలదారులు తీవ్రఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. షాపులోని వస్తువులకు రక్షణగా జాలీలను ఏర్పాటు చేసుకుంటున్నారు. కోతుల బెడతతో పెంకుటిళ్లలు ధ్వంసం అవుతున్నాయి. అరుబయట ఎండబెట్టిన పప్పు దినుసులు ఇతర ఆహార పదార్థాలను వదలటం లేదు. ఇళ్లలో ఉన్న మామిడి, జామ, బొప్పాయి ఇతర పండ్లచెట్లు, కూరగాయాల చెట్లను సైతం ధ్వంసం చేస్తున్నాయి.

భయాందోళనలో ప్రజలు

కోతుల బెడద రోజురోజుకు ఎక్కువ కావడంతో పట్టణ వాసులు భయందోళనకు గురవుతున్నారు. ఇళ్లలో చొరబడిన కోతులను తరిమే ప్రయత్నంలో అవి ప్రజలపై దాడులకు దిగుతున్నాయి. కొన్ని సందర్భాల్లో కోతి కాటుకు గురై ఆస్పత్రుల చుట్టూ తిరగాల్సిన పరిస్థితులు ఉత్పన్నమవుతున్నాయి. మిద్దెల మీద గుంపులుగుంపులుగా ఒకచోట చేరి వచ్చి పోయే వారిపై దాడి చేస్తున్నాయి. కోతుల బెడద తీవ్రం కావడంతో కొంత మంది టపాసులు, పెద్ద శబ్దాలు చేసి వాటిని తరిమి వేస్తున్నారు.కోతులను బంధించి పట్టణం నుంచి అటవీ ప్రాంతాలకు తరలించాలని డిమాండ్ చేస్తున్నారు.

మూడు నెలల క్రితం దాడి చేశాయి



మూడు నెలల క్రితం నాపై కోతి దాడి చేసి కరిచింది. స్థానిక ఏరియా ఆసుపత్రిలో ఐదు రేబిస్ టీకాలు వేయించుకున్నా. కోతులతో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఇళ్లలోకి చొరబడి వస్తువులను చిందర వందరగా పడేసి వీరంగం సృష్టిస్తున్నాయి. పప్పు దినుసులు, ఆహార పదర్థాలు, కూరగాయలను ఎత్తుకెళ్తున్నాయి. అధికారులు నియంత్రణ చర్యలు చేట్టాలి.

– గద్దం దేవకమ్మ, విద్యానగర్

ప్రజా ఉద్యమాలతో ఎండగడతాం

- సీపీఎం జిల్లా కార్యదర్శి జహంగీర్



సమావేశంలో మాట్లాడుతున్న ఎం.డి.జహంగీర్

గుండాల : బూటకపు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వాన్ని ప్రజా క్షేత్రంలో ఎండగడతామని సీపీఎం జిల్లా కార్యదర్శి ఎం.డి.జహంగీర్ అన్నారు. ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే ప్రజా ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఆదివారం పెద్దపడిశాల గ్రామంలో నిర్వహించిన సీపీఎం 6వ మండల మహా సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీలు ఏమయ్యాయని ప్రశ్నించారు. మహిళలకు రూ.2500 ఇవ్వడం లేదని అన్నారు. రైతులకు చేస్తామన్న రుణమాఫీ కాలేదని, ఆసరా పింఛన్ల పెంపు చేపట్ట లేదని విమర్శించారు. మూసీలో 12 వేల కంపెనీల రసాయనాలు కలుస్తున్నా పాలకులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. మూసీ ప్రక్షాళనకు సీపీఎం ఎప్పుడూ వ్యతిరేకం కాదన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం నవంబర్ 15 నుంచి ఇంటింటికీ సీపీఎం పోరుబాట కార్యక్రమాన్ని చేపడతామని తెలిపారు. అంతకు ముందు గ్రామంలో పార్టీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు మాటూరి బాలరాజు, జిల్లా కమిటీ సభ్యుడు బొల్లు యాదగిరి, రైతు సంఘం జిల్లా నాయకులు పైళ్ల యాదిరెడ్డి, మోత్కూరు, గుండాల, అడ్డగూడూరు మండల కార్యదర్శులు గుండు వెంకటనర్సు, మద్దెపురం రాజు, బుర్రు అనిల్, నాయకులు బి.సత్యనారాయణ, బాలయ్య, పి.అంజయ్య, ఎం.డి.ఖలీల్, బత్తిని భిక్షం, ఎం.సోమయ్య, లింగయ్య పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి క్రీడాపోటీలకు ఎంపిక

రాజాపేట: మండలంలోని పాముకుంట, బొందుగుల ఉన్నత పాఠశాలలకు చెందిన విద్యార్థులు రాష్ట్రస్థాయి క్రీడాపోటీలకు ఎంపికైనట్లు ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, పీడీ శోభారాణి ఆదివారం తెలిపారు. ఈ సందర్భంగా ఉమ్మడి నల్లగొండ జిల్లాలో జరిగిన ఎస్‌జీఎఫ్ అండర్ 17 వాలీవాల్ పోటీల్లో పాముకుంట విద్యార్థి లోకేష్, బాలికల విభాగంలో రెడ్డబోయిన సాహితిలు తమ ప్రతిభ కనపరిచి రాష్ట్రస్థాయి క్రీడాపోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. ఈ నెల 28 నుంచి 30 వరకు పెద్దపల్లిలో జరిగే రాష్టస్థాయి పోటీల్లో ఉమ్మడి జిల్లా తరపున ప్రాతినిధ్యం వహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థుల ఎంపిక పట్ల ఎంఈఓ చంద రమేష్ అభినదనలు తెలిపారు.

జాతీయ అవార్డుతో బాధ్యత పెరిగింది



వెంకటేష్‌కు అవార్డు అందజేస్తున్న కమిటీ ప్రతినిధులు

భువనగిరిటౌన్ : మహాత్మా జ్యోతిబా పూలే జాతీయ అవార్డు రావడంతో బాధ్యత పెరిగిందని సామాజిక కార్యకర్త కొడారి వెంకటేష్ అన్నారు. ఆదివారం హైదరాబాద్ లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలోని షోయబుల్లాఖాన్ హాల్లో బహుజన సాహిత్య అకాడమీ ఏడో వార్షికోత్సవం సందర్భంగా సినీ గేయ రచయిత మౌనశ్రీ మల్లిక్ చేతుల మీదుగా మహాత్మా జ్యోతిబా పూలే జాతీయ పురస్కారం అందుకున్న కొడారి వెంకటేష్ మీడియాతో మాట్లాడారు. మూఢనమ్మకాల నిర్మూలనకు చట్టం రావాల్సిన అవసరం ఉందన్నారు. వినియోగదారుల సంఘం బాధ్యునిగా నిత్యం దోపిడీకి, కల్తీకి గురవుతున్న వినియోగదారులను చైతన్యం చేస్తున్నాని ఆయన తెలిపారు. తన సామాజిక సేవలను గుర్తించిన వారికి ఆయన ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

మూసీ సుందరీకరణ చేస్తే సన్మానం చేస్తాం



మాట్లాడుతున్న మాజీ ఎంపీపీ ప్రభాకర్‌రెడ్డి

భూదాన్‌పోచంపల్లి : మూసీ ప్రక్షాళనకు బీఆర్ఎస్ పార్టీ వ్యతిరేకం కాదని, సుందరీకరణ చేస్తే తామే ఘన సన్మానం చేస్తామని మాజీ ఎంపీపీ మాడ్గుల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. ఆదివారం పట్టణకేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మూసీ ప్రక్షాళనను అడ్డుకొంటున్నామని అబద్ధాల ప్రచారాన్ని మానుకోవాలని అన్నారు. సుందరీకరణ పేరుతో పేదోళ్ల ఇల్లు కూలగొట్టడాన్ని వ్యతిరేకిస్తున్నామని అన్నారు. వారికి ప్రత్యామ్నాయంగా ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. హైడ్రా పేరుతో పేదవారి ఇళ్లు కూలుస్తున్నారని, ముందుగా ఇంటి నిర్మాణానికి అనుమతులు ఇచ్చినా అధికారులపై చర్యలు తీసుకోవాలని అన్నారు. సమావేశంలో బీఆర్ఎస్ మండల, పట్టణ అధ్యక్షులు పాటి సుధాకర్ రెడ్డి, సీత వెంకటేశం, మున్సిపల్‌వైస్ చైర్మన్ బాత్క లింగస్వామి, మాజీ వైస్ఎంపీపీ పాక వెంకటేశ్‌యాదవ్, సామ రవీందర్‌రెడ్డి, కౌన్సిలర్లు సామల మల్లారెడ్డి, దేవరాయ కుమార్, మాజీ మార్కెట్‌కమిటీ డైరెక్టర్లు ముత్యాల మహిపాల్‌రెడ్డి, పగిళ్ల సుధాకర్ రెడ్డి, కందాల సుధాకర్‌రెడ్డి, కుడికాల బలరాం, కల్యూరి శ్రీకాంత్, బాలచంద్రం, ఉపేందర్‌రెడ్డి, రవీందర్‌రావు, శేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం



యాదగిరిగుట్ట : ఉపాధ్యాయులతో పూర్వవిద్యార్థులు

యాదగిరిగుట్ట: యాదగిరిగుట్ట పట్టణంలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1993–94 సంవత్సరం పదో తరగతి బ్యాచ్ విద్యార్థులు ఒకే వేదికపై కలుసుకున్నారు. 30ఏళ్ల తరువాత మిత్రులంతా ఒకే చోటా కలుసుకొని, నాటి గుర్తులను ఉపాధ్యాయులతో కలిసి నెమరేసుకున్నారు. అనంతరం తమకు బోధించిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు.

సంక్షిప్త సమాచారం

తల్లిదండ్రులను విస్మరించొద్దు

చౌటుప్పల్ రూరల్: వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రులను పోషించాల్సిన బాధ్యతను విస్మరించొద్దని చౌటుప్పల్ తహసీల్దార్ ఎస్.హరికృష్ణ అన్నారు.మండలంలోని పెద్దకొండూర్ గ్రామంలోని సాయియాదాద్రి వృద్ధాశ్రమంలో మదర్‌థెరిస్సా సోషల్ సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో రూ.3లక్షల విలువైన నిత్యావసర సరుకులు, దుప్పట్లను చౌటుప్పల్ సీఐ మన్మథకుమార్‌తో కలిసి అందజేశారు. కార్యక్రమంలో సొసైటి అధ్యక్షుడు కిషోర్, ప్రధాన కార్యదర్శి ఎలిషా, డైరెక్టర్ సుధీర్, ఆశ్రమ నిర్వాహకులు అశోక్‌కుమార్, ఐసీడీఎస్ ప్రాజెక్ట్ అదనపు సీడీపీఓ సమీరా బేగం తదితరులు పాల్గొన్నారు.

రోడ్డుకు మరమ్మతులు చేయాలి

రామన్నపేట : మండలంలోని వెల్లంకి–గుంద్రాంపల్లి గ్రామాల మధ్య దెబ్బతిన్న బీటీరోడ్డుకు మరమ్మతులు చేయాలని వివిధపార్టీల నాయకులు ఆదివారం వినూత్నంగా నిరసన తెలిపారు. రోడ్డుపై వంటావార్పు నిర్వహించారు. కార్యక్రమంలో నకిరేకంటి గణేష్,మాజీఎంపీటీసీలు బర్ల బాబురావు, ఎర్రోళ్ల నర్సింహ, వివిధపార్టీల నాయకులు మీర్జా ఫజల్‌బేగ్, నకిరేకంటి నరేందర్, పోచబోయిన మల్లేశం, కుర్మ మహేందర్, తూడి సంజయ్, ముసునూరి ప్రదీప్, ఆవనగంటి మల్లేశం, కాకి శ్రీకాంత్, గుర్రం మహేష్ పాల్గొన్నారు.

రోడ్డు మరమ్మతులు చేపట్టాలని ధర్నా

భూదాన్‌పోచంపల్లి: మండలంలోని దేశ్‌ముఖి నుంచి పిలాయిపల్లి వరకు అధ్వానంగా ఉన్న రోడ్డును మరమ్మతులు చేపట్టాలని ఆదివారం ప్రగతిశీల యువజన సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో ప్రగతిశీల యువజన సంఘం పట్టణ కార్యదర్శి పగడాల శివ, ఏసూరి బుచ్చయ్య, కె. మోహన్‌రెడ్డి, రాంచంద్రారెడ్డి, సత్యనారాయణ, నరేశ్, ప్రదీప్ పాల్గొన్నారు.

క్రమశిక్షణకు కరాటే దోహదం

మోత్కూరు : కరాటే క్రమ శిక్షణ, ఆత్మ రక్షణ, శారీరక దారుఢ్యానికి దోహద పడుతుందని రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ జి.లక్ష్మనర్సింహారెడ్డి అన్నారు. మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కరాటే బెల్టు గ్రేడింగ్ టెస్టులను కరాటే గ్రాండ్ మాస్టర్ పి.బాలరాజు ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కరాటే బెల్టుల ప్రదానోత్సవానికి లక్ష్మీనర్సింహారెడ్డి హాజరై మాట్లాడారు. జిల్లా, జాతీయ స్థాయిల్లో మెడల్ సాధించిన విద్యార్థులకు ఉద్యోగాల్లో ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు. అనంతరం ప్రతిభ చూపిన పలువురికి బ్లాక్ బెల్టులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బయ్యని పిచ్చయ్య, సీనియర్ కరాటే మాస్టర్ అన్నెపు వెంకట్, కనుకు రాజు, బుర్ర సంతు, ఊర మత్స్యగిరి పాల్గొన్నారు.

కొమురం భీమ్ ఆశయ సాధనకు కృషి

మోత్కూరు : విప్లవ పోరాట యోధుడు కొమురం భీమ్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్ గౌడ్ కోరారు. ఆదివారం మోత్కూరులో కొమురం భీమ్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీసీ రిజర్వేషన్ సాధన సమితి నాయకులు నిలిగొండ మత్స్యగిరి, మత్స్యగిరి, మర్రి రాము, సోమేశ్వర్, బోడ భాస్కర్, బండారు రవి, కె.జనార్దన్, శంకర్ పాల్గొన్నారు.

గీత కార్మికుడికి పరామర్శ

రామన్నపేట : ప్రమాదవశాత్తు తాటిచెట్టు పైనుంచి పడి తీవ్రంగా గాయపడి రామన్నపేట ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వలిగొండ మండలం పైల్వాన్‌పురం గ్రామానికి చెందిన కల్లెపు మహేష్‌ను ఆదివారం కల్లుగీత కార్మికసంఘం రాష్ట్రకమిటీ సభ్యుడు గాజుల ఆంజనేయులు పరామర్శించారు. ఆయన వెంట బి.బాలరాజు, పి.భిక్షం, ఉన్నారు.

శ్రీచైతన్య యూత్ నూతన కమిటీ ఎన్నిక

ఆలేరురూరల్ : ఆలేరు మండలం సాయిగేడెం గ్రామంలో శ్రీచైతన్య యూత్ నూతన కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా బైరి మహేందర్ గౌడ్, ఉపాధ్యక్షుడిగా ఎండి అంజద్, ప్రధానకార్యదర్శిగా ఊదరీ ప్రవీణ్, కోశాధికారిగా ననాబోలు రామకృష్ణను ఎన్నుకున్నారు.

తెలంగాణ ఉద్యమకారులకు అండగా నిలవాలి



చౌటుప్పల్ : మాట్లాడుతున్న బొబ్బిళ్ల శ్రీరాములు

చౌటుప్పల్ : మలిదశ తెలంగాణ సాధన ఉద్యమంలో ముందుండి పోరాడిన ఉద్యమకారులకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా నిలవాలని ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షుడు బొబ్బిళ్ల శ్రీరాములు, అధికార ప్రతినిధి గోశిక జగన్‌లు డిమాండ్ చేశారు. పట్టణ కేంద్రంలో ఆదివారం జరిగిన ఉద్యమకారుల ఫోరం మండల సమావేశంలో వారు మాట్లాడారు. ఎంతో మంది పోరాటాల ఫలితంగా స్వరాష్టం ఏర్పడినా పదేళ్లకాలంలో ఉద్యమకారులకు ఒరిగిందేమీలేదన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం గత ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరారు. మండల ఉద్యమకారుల ఫోరం అధ్యక్షుడు గట్టు సుధాకర్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో నాయకులు ఎండి.ఖలీల్, భీమగోని మల్లేష్, మల్లెబోయిన లక్ష్మయ్య, చీకూరి వెంకటేశం, ఈపూరు శేఖర్, శ్రీనివాస్, శ్రీశైలం, కృష్ణ, బాబు పాల్గొన్నారు.

హామీలు అమలు చేయాలి

ఆలేరురూరల్ : తెలంగాణ రాష్ట్ర సాధనకు తొలి, మలిదశ ఉద్యమాల్లో పోరాటం చేసిన ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయాలని ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర నాయకుడు తమ్మడి పద్మారావు అన్నారు. ఆదివారం ఆలేరు పట్టణ కేంద్రంలోని ఓ కమిటీ హాల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ పోరాటంలో పాల్గొన్న ఉద్యమకారును గుర్తించడానికి కమిటీ వేసి ప్రత్యేక గుర్తింపు కార్డులు అందజేయాలన్నారు. కార్యక్రమంలో సిద్దులు, చంద్రబాను మల్లయ్య, స్వామి పాల్గొన్నారు.

సంక్షేమబోర్డు ఏర్పాటు చేయాలి

రామన్నపేట : తెలంగాణ రాష్టసాధనకు పాటుపడిన ఉద్యమకారుల కుటుంబాలను ఆదుకోవడానికి ప్రభుత్వం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ఫోరం మైనార్టీ విభాగం రాష్ట్ర అధ్యక్షుడు ఎస్కే చాంద్ కోరారు. ఆదివారం రామన్నపేటలో ఉద్యమకారుల ఫోరం సమావేశం నిర్వహించారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు. తెలంగాణ ఉద్యమకారులను గుర్తించడానికి ప్రభుత్వం కమిటీని ఏర్పాటు చేయాలన్నారు. సమావేశంలో ఫోరం మండల అధ్యక్షుడు నోముల శంకర్, బొడ్డుపల్లి లింగయ్య, ఎండి ఇమామ్‌సాబ్, పూసల బాలయ్య, ప్రవీన్, సర్ద కృష్ణ పాల్గొన్నారు.

గీత కార్మికుడికి గాయాలు

వలిగొండ: తాటిచెట్టు పైనుంచి జారి పడి గీత కార్మికుడికి గాయాలయ్యాయి. ఈ ఘటన ఆదివారం వలిగొండ మండల పరిధిలోని పహిల్వాన్‌పురం గ్రామంలో జరిగింది. పహిల్వాన్‌పురం గ్రామానికి చెందిన గీత కార్మికుడు కల్లెం చిన్న మహేష్ రోజుమాదిరిగా ఆదివారం గ్రామ శివారులో తాటిచెట్టు ఎక్కగా.. ప్రమాదవశాత్తు జారి కిందపడ్డాడు. స్థానికులు గమనించి చిన్నమహేష్‌ను చికిత్స నిమిత్తం రామన్నపేట ఏరియా ఆస్పత్రికి తరలించారు.

నందనంలో చోరీ

భువనగిరి క్రైం : మండలంలోని నందనం గ్రామంలో చోరీకి పాల్పడిన నిందితుడిని పోలీసులు పట్టుకున్నారు. ఐడీపీ బొల్లారం, బీసీ కాలనీకి చెందిన సంపగి రాజు ట్రాక్టర్ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. మద్యానికి అలవాటై ఖర్చుల నిమిత్తం నందనం గ్రామానికి వచ్చి వచ్చాడు. రోడ్డు పక్కనే ఉన్న బాలరాజు ఇంటికి తాళం వేసి ఉండడాన్ని గమనించి పగులగొట్టి లోనికి ప్రవేశించాడు. బీరువా తెరిచి అందులో ఉన్న 10తులాల బంగారం, 174 తులాల వెండిని అపహరించి పరారయ్యాడు. బాల్‌రాజు ఫిర్యాదు మేరకు రూరల్ పోలీసులు క్లూస్ టీం ద్వారా ప్రాథమిక సమాచారం ఆధారంగా నిందితుడిని అరెస్ట్ చేశారు. భువనగిరి రూరల్ సీఐ చంద్రబాబు ఆధ్వర్యంలో రాజుపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరుపరిచినట్లు ఎస్ఐ సంతోష్ కుమార్ తెలిపారు.

హైవేపై ట్యాంకర్ బోల్తా

భువనగిరి క్రైం : పట్టణంలోని 165వ జాతీయ రహదారిపై ఆదివారం ఆయిల్ ట్యాంకర్ బోల్తా పడడంతో క్లీనర్‌కు స్వల్ప గాయాలయ్యాయి. వివరాల ప్రకారం నల్లగొండ నుంచి హైదరాబాద్ వెళ్తున్న ఆయిల్ ట్యాంకర్ నల్లగొండ రోడ్డు నుంచి బైపాస్ రోడ్డు ఎక్కుతుండుగా ప్రమాదవశాత్తు బోల్తా పడింది. స్థానికులు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఘటన స్థలాన్ని పరిశీలించారు.

ఎంపీకి ఘన స్వాగతం



ఎంపీకి స్వాగతం పలుకుతున్న నాయకులు

మోత్కూరు: అడ్డగూడూరు మండలం మానాయకుంటలో ఆదివారం జరుగుతున్న మూసీ పునరుజ్జీవ రైతుల ఆత్మీయ సమ్మేళన సభకు హైదరాబాద్ నుంచి మోత్కూరు మీదుగా వెళుతున్న భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డికి మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం కవిత, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు గుండగోని రామచంద్రు గౌడ్‌లు కండువా కప్పి స్వాగతం పలికారు. కార్యక్రమంలో బద్దం నాగార్జున్‌రెడ్డి, పన్నాల శ్రీనివాస్‌రెడ్డి, అర్ద ప్రతాప్‌రెడ్డి, దేవరపల్లి రంగారెడ్డి పాల్గొన్నారు.

నిధులు మంజూరు చేయాలి

ఆత్మకూరు(ఎం): ఆత్మకూరు(ఎం) మండలంలో రెన్యూవల్ రోడ్లకు నిధులు మంజూరు చేయాలని సీపీఎం మండల కార్యదర్శి వేముల భిక్షం ఒక ప్రకటనలో ఆదివారం కోరారు. మండలంలో కూరెల్ల–రాఘవాపురం రోడ్డు, రహీంఖాన్‌పేట రోడ్డు, పల్లెర్ల రోడ్డు, ఆత్మకూరు(ఎం) నుంచి పల్లెపహాడ్ రోడ్డు, కప్రాయపల్లి నుంచి పారుపల్లి రోడ్లను యేళ్ల తరబడి రెన్యూవల్ చేయక పోవడంతో గుంతలు పడి వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు.

రాజాపేటకు సాగు జలాలు అందించాలి



సమావేశంలో మాట్లాడుతున్న పాశం భాస్కర్

రాజాపేట : రాజాపేట మండలంలోని గొలుసుకట్టు చెర్వుల ద్వారా సాగు జలాలు అందించాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో జరిగిన బీజేపీ నాయకుల సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. ప్రస్తుత ప్రభుత్వం తపాసుపల్లి ద్వారా లేదా, గంధమల్ల ద్వారానైనా సాగు జలాలు అందిస్తే స్వాగతిస్తామన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ బలోపేతానికి యువత సిద్ధంగాగా ఉండాలని కోరారు. సమావేశంలో మండల అధ్యక్షుడు దాచపల్లి రాజు, నాయకులు ఊట్కూరి అశోక్ గౌడ్, కర్రె ప్రవీణ్, గుండ్లపల్లి సత్యనారాయణ, కొక్కొండ సత్యనారాయణ, మెండు భగవాన్‌రెడ్డి, బండి సిద్దులు, బూర్గు శేఖర్‌రెడ్డి, బీరప్ప, లక్ష్మణ్, చంద్రమౌళి, వినోద్, శివ పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర



మసీదుగూడెంలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న దామోదర్‌రెడ్డి

చౌటుప్పల్ రూరల్: ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే రైతులకు మద్దతు ధరతో పాటు బోనస్ అందుతుందని చౌటుప్పల్ సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి తెలిపారు.మండలంలోని పెద్దకొండూర్,మసీదుగూడెం,నక్కలగూడెం గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆదివారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో సింగిల్‌విండో వైస్ చైర్మన్ చెన్నగొని అంజయ్య, సీఈఓ ఎరుకల రమేష్, డైరక్టర్లు గుండెబోయిన రూపమ్మ,దూర్కి కృష్ణ,మాజీ సర్పంచ్ వాకిటి భూలక్ష్మీ భూపాల్‌రెడ్డి,కాయితి రమేష్,బద్దం పాండురెడ్డి,రైతులు కాయితి యాదయ్య,గూడూరు కళమ్మబాల్‌రెడ్డి,ముప్పిడి శ్రీనివాస్,శేఖర్ పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలి

మోత్కూరు : ధాన్యం కొనుగోలు కేంద్రాలను తక్షణమే కేంద్రాలను ప్రారంభించాలని సీపీఎం మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం మోత్కూరులో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వం మద్దతు ధరకు ధాన్యం కొనుగోలు చేస్తామని, దళారులకు అమ్మి రైతులు మోసపోయినంక ధాన్యం కొనుగోళ్లు ప్రారంభిస్తారా అని విమర్శించారు. ప్రైవేట్ వ్యాపారులకు రైతులు ధాన్యం విక్రయించి తీవ్రంగా నష్ట పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సమావేశంలో సీపీఎం మండల నాయకులు పసునూరు చంద్రారెడ్డి, దడిపల్లి ప్రభాకర్, పానుగుల రమేష్, కురుమేటి యాదయ్యలు తదితరులు ఉన్నారు.

నీతివంతమైన పాలన బీజేపీతోనే సాధ్యం



చౌటుప్పల్ : క్రియాశీలక సభ్యత్వాన్ని అందజేస్తున్న రమణగోని శంకర్

చౌటుప్పల్ : నీతివంతమైన పాలన కేవలం బీజేపీ తోనే సాధ్యమౌతుందని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు రమణగోని శంకర్ తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డుల్లో ఆదివారం నాయకులకు క్రియాశీలక సభ్యత్వాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రానున్న రోజుల్లో రాష్ట్రంలో బీజేపీదే అధికారమని ధీమా వ్యక్తం చేశారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తాచాటుతామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిటీ అధ్యక్షుడు కంచర్ల గోవర్ధన్‌రెడ్డి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ పోలోజు శ్రీధర్‌బాబు, నాయకులు గజం ఆనంద్, బాతరాజు గణేష్, మారగోని గణేష్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

బీజేపీని బలోపేతం చేయాలి

భూదాన్‌పోచంపల్లి : బీజేపీని గ్రామస్థాయి నుంచి మరింత బలోపేతం చేయాలని ఆ పార్టీ మండల అధ్యక్షుడు గుండ్ల రాజుయాదవ్, మహిళామోర్చా జిల్లా అధ్యక్షురాలు మాధురి చంద్ర అన్నారు. ఆదివారం మండలంలోని జూలూరు గ్రామంలో బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. మోదీ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ సత్తా చాటాలని అన్నారు. కార్యక్రమంలో బీజేపీ ఓబీసీ జిల్లా అధికార ప్రతినిధి పల్లెకాడి బస్వయ్య, మహిళా మోర్చా జిల్లా ఉపాధ్యక్షురాలు మాధవి పాల్గొన్నారు.

మోదీ నాయకత్వాన్ని బలపరచాలి

బొమ్మలరామారం : ప్రజలు అత్యధికంగా పార్టీ సభ్యత్వాలు తీసుకుని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వాన్ని బలపరచాలని జిల్లా నాయకులు వేముల నరేష్ అన్నారు. మండలంలోని పెద్ద పర్వతాపూర్ గ్రామంలో ఆదివారం నిర్వహించిన బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు చిమ్ముల రవీందర్ రెడ్డి, బైరగోని మహేష్‌గౌడ్,గుండ్ల గోపాల్ గౌడ్, వినోద్ జాదవ్, గూలారి బాల్ రాజ్, జూపల్లి సాయి కుమార్ పాల్గొన్నారు.

మూసీ ప్రక్షాళన పేరిట మభ్యపెడుతుండ్రు

అడ్డగూడూరు : కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మూసీ ప్రక్షాళన పేరుతో ప్రజలను మభ్యపెడుతోందని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కొమ్మిడిప్రభాకర్‌రెడ్డి ఆదివారం ఆయన స్థానికంగా విలేకరులతో మాట్లాడారు. మానాయికుంట బ్రిడ్జిపై మూసీ పునరుజ్జీవ సభ స్టేజీ తగిలి మృతిచెందిన చరణ్ కుటుంబానికి రూ.50లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమావేశంలో మాజీ ఎంపీపీ దర్శనాల అంజయ్య, నాయకులు చిప్పలపల్లి మహేంద్రనాథ్, వెంకటేశ్వర్లు, పోగుల నర్సిరెడ్డి, జనార్ధన్ రెడ్డి, పూజారి సైదులు పాల్గొన్నారు.